http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 17 అక్టోబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- మరో 140 మంది లొంగు'బాట'
- నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం
- బైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి
- ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు.




## లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు

- పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం.
- బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి
- అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.



## వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

- వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయి
- సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారు
- మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే.

## డిసెంబరు 1 నుంచి 9వరకు
# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు



- తెలంగాణ కేబినెట్ భేటీ..
- పలు కీలక అంశాలకి ఆమోదం
- బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చ
- న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం
- రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు
- జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినెట్ ఆమోదం

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రి మండలి సమావేశం ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించినట్లు సమాచారం. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన slp డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. - మిగతా3లో




## మీడియా ముందుకు వెళ్లకండి.. కూర్చుని మాట్లాడుకుందాం

- కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!
- ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి మీనాక్షి నటరాజన్ సూచన
- సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ బెదిరించినట్లు ఆరోపణలు
- దీంతో ఓఎస్డీగా సుమంత్‌ను తప్పించిన ప్రభుత్వం

హైదరాబాద్

"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారు. కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో - మిగతా3లో



## నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

- రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారు
- భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నాం
- నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలి
- హోంమంత్రి అమిత్ షా

## తెలంగాణ ప్రభుత్వానికి
# బిగ్ షాక్

- జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరణ
- తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చు
- ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోం
- మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలి
- కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చు
- హైకోర్టులో విచారణ యధాతథంగా కొనసాగుతుంది




ఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరించింది. గురువారం వాడి వేడి వాదనల అనంతరం.. తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చని, ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోమని చెబుతూ ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలే చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేసింది. అయితే తెలంగాణ హైకోర్టు ఆ జీవోపై స్టే విధిస్తూ.. విచారణ ఆరు వారాలకు వాయిదా వేసింది. ఈలోపు రిజర్వేషన్ల పరిమితి మీరకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని - మిగతా3లో

## బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు



- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు
- తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం
- బంద్ విజయవంతం కావాలి
- అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు.

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రకస్తే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ' కుల సర్వేకు ఆద్యులు రాహుల్ గాంధీ. స్వాతంత్ర్యం అనంతరం శాస్త్రీయ బద్ధంగా కుల సర్వే నిర్వహించి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చాం. కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉన్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు - మిగతా3లో



## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం

- ట్రంప్ వ్యాఖ్యల్యపై రష్యా రెస్పాన్స్
- రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నది
- దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుంది


## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

- గుజరాత్ మంత్రులంతా రాజీనామా..
- శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది



http://www.agnidharanews.com అగ్నిధార

# నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు



నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగిన రోజు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టు పార్టీ కి దశాబ్దాలపాటు అత్యంత కీలకనేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు బుధవారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ లో సరెండర్ అయ్యారు. ఈ విషయాన్ని చెబుతూ అమిత్ షా పై వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో 27మంది, మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. గత రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని, ఇంకా తుపాకీ కొనసాగించాలనుకొనే వారు మాత్రం భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తి పొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం ఉందని, దాన్ని భద్రతాదళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా.. 1785మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో 477 మంది ఎన్‌కౌంటర్‌లలో మరణించారని చెప్పారు.


# లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు





**న్యూఢిల్లీ:** బీహార్‌లో నవంబర్‌లో జరగనున్న ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష కూటమిలో సీట్ల కేటాయింపు చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. దీనిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గురువారం రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో నేరుగా మాట్లాడారని పార్టీ వర్గాలు తెలిపాయి. పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం. బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. తొలుత ఆర్జేడీ తన మిత్రపక్షం కాంగ్రెస్‌కు 52 సీట్లు ఇచ్చింది. అయితే దానిని కాంగ్రెస్ తిరస్కరించింది. కనీసం 60 నియోజక వర్గాలు కావాలని పట్టుపట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు- ఆర్జేడీ మధ్య చర్చలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రెండు పార్టీల జాతీయ నాయకత్వం సీట్ల ప?త్రిష్టంభనను తొలగించేందుకు రంగంలోకి దిగింది. అయితే ఆర్జేడీ నేతలు కాంగ్రెస్ 61 సీట్ల డిమాండ్‌ను నెరవేర్చడానికి ముందుకు వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పట్టుబట్టిన కొన్ని కీలక నియోజకవర్గాలపై విభేదాలు మొదలయ్యాయని సమాచారం. నర్కటియగంజ్, వాసాలిగంజ్, కహల్గావ్ స్థానాలలో పోటీ విషయంలో ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. చైన్పూర్, బచ్వారాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని సమాచారం. కాగా రాహుల్ గాంధీ తాను చేపట్టిన ఓటరు అధికార్ యాత్ర రాష్ట్రంలో తమకు అవకాశాలను పెంచుతుందని నమ్ముతూ మరిన్ని సీట్లు కోరుతున్నారని తెలుస్తోంది. మీడియాకు ?ప్రాథమికంగా తెలిసిన సమాచారం ప్రకారం కాంగ్రెస్ 61 సీట్లతో సరిపెట్టుకునేందుకు అంగీకరించింది. ఇది 2020లో పోటీ చేసిన 70 సీట్ల కంటే తొమ్మిది సీట్లు తక్కువ. ఆ సమయంలో కాంగ్రెస్ 19 సీట్లను మాత్రమే గెలుచుకుంది. నాటి ఎ?న్నికల్లో ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేయగా, 75 మంది అభ్యర్థులు గెలిచారు. ఇదిలా ఉండగా సీట్ల కేటాయింపు ఇంకా జరగకముందే బుధవారం రాత్రి కాంగ్రెస్ తమ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిది. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బుధవారం రాఘోపూర్ అసెంబ్లీ స్థానం నుండి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కాంగ్రెస్ తమ అభ్యర్థులను తొలి జాబితాను ప్రకటించడం గమనార్హం.

## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం..



భారతదేశం ఇంకా ఎంతోకాలం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోబోదని, ఈ విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా స్పందించింది. భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు ఎంతో ముఖ్యమని రష్యా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నదని, దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని అన్నారు. కాగా రష్యా చమురు దిగుమతి చేసుకుంటుం దన్న కారణంగా ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాలు విధించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుందని, కాబట్టి రష్యా చమురును కొనుగోలు చేయడం మానుకోవాలని అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. అయితే అమెరికా హెచ్చరికలను భారత్ పట్టించుకోకపోవడంతో అదనపు సుంకాలు వేసింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తానని మోదీ హామీ ఇచ్చినట్లు ట్రంప్ చెప్పడం చర్చనీయాంశమైంది.

# వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!



అమెరికాలోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరేబియన్ సముద్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పడవలపై ఇటీవల అమెరికా సైన్యం పలుమార్లు దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక విషయం బయటపెట్టారు. వెనెజువెలా లో రహస్య కార్యకలాపాలు నిర్వహించేందుకు తాను సీఐఏకి అధికారికంగా అనుమతిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఓవెల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై స్పష్టతనిచ్చారు. వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయన్నారు. సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో వారు మరిన్ని దాడులకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై చర్యలు తీసుకొనే అధికారం సీఐఏకు ఉందా అనే ప్రశ్నకు స్పందించేందుకు ట్రంప్ నిరాకరించారు. ట్రంప్ ప్రకటనకు ముందే ది న్యూయార్క్ టైమ్స్ ఈ విషయాన్ని వెల్లడించింది. ట్రంప్ చర్యలను డెమొక్రటిక్ సెనెటర్ జీన్ షాహీన్ తప్పుబట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలకు తాను మద్దతిస్తానన్నారు.

కానీ, కాంగ్రెస్ అనుమతి తీసుకోకుండా ఆ దేశంలో రహస్య కార్యకలాపాల కోసం సీఐఏకు అధికారం ఇవ్వడంతో పాటు పడవలపై దాడులు చేయించడం సరికాదన్నారు. ట్రంప్ పరిపాలన అమెరికాను మరొక సంఘర్షణలోకి నడిపిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటినుంచి చెబుతున్నారు. ఆ ముఠాలను అంతం చేసేందుకు ఇటీవల సైన్యాన్ని రంగంలోకి దింపారు. కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించారు. ఇప్పటివరకు యూఎస్ దళాలు ఐదు పడవలను ధ్వంసం చేశాయి. తమ దళాలు జరిపిన దాడుల్లో పలువురు మరణించారంటూ ట్రంప్ స్వయంగా పేర్కొన్నారు.

## దెబ్బకు పరార్.. పాక్ సైనికుల దుస్తులను బహిరంగంగా ప్రదర్శించిన తాలిబన్లు


**న్యూఢిల్లీ :** అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ దేశ విదేశాంగ మంత్రి తొలిసారిగా భారత్‌లో పర్యటించారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ పునరుద్ధరించాయి. అయితే దీనిపై దాయాది పాకిస్థాన్ తన అక్కసును వెళ్లగక్కింది. తాలిబన్లు భారత్‌కు దగ్గరవుతుండటంతో ఆగ్రహించిన పాక్ పాలకులు తమ సైన్యాన్ని ఉసిగొల్పారు. అఫ్ఘాన్‌లోని కాందహార్ ప్రావిన్సు, పాక్‌లోని బలోచిస్థాన్ ప్రాంతం మధ్య ఉన్న కీలక సరిహద్దు జిల్లా స్పిన్ బోల్డక్‌లో మంగళవారం అర్ధరాత్రి పాక్ సైనికులు దాడులకు పాల్పడ్డారు. దీంతో 15 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారని అఫ్ఘాన్ పాలకులు ప్రకటించారు. దీనికి ప్రతిగా తాలిబన్ బలగాలు పాక్ సైనికులపై దాడులకు దిగాయి. పాకిస్థాన్‌లోని చమన్ జిల్లా, అఫ్ఘాన్‌లోని బోల్డక్ జిల్లాలో ఉభయ దేశాలకు చెందిన సైనిక దళాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నారు. మరోవైపు స్పిన్ బోల్డక్‌లో తమ సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ సైన్యం ఉపయోగించిన యుద్ధ ట్యాంకును స్వాధీనం చేసుకున్న తాలిబన్ బలగాలు, పాక్ సైనిక ఔట్‌పోస్టుపై మెరుపు దాడి చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా పాక్ సైనికులు పరారైనట్లు, కొంత మందిని బంధించినట్లు, భారీగా ఆయుధాలు, ఆహార పదార్థాలను స్వాదీనం చేసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాజాగా ఆ వార్తలు నిజమేనని, తమ దెబ్బకు పాక్ సైనికులు పరారయ్యారని తాలిబన్ సైన్యం నిరూపించింది. తాము స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, ఆహార పదార్థాలు, పాక్ సైనికుల దుస్తులు, ఇతర సామాగ్రిని అఫ్ఘాన్ సైనికులు నంగర్‌హార్ ప్రావిన్స్‌లో బహిరంగంగా ప్రదర్శించారు. పాక్ సైనికుల ప్యాంట్లను ప్రదర్శిస్తూ.. ఆ దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ దృష్యాలను అఫ్ఘానిస్థాన్‌లోని బీబీసీ జర్నలిస్టు దౌద్ జున్బిష్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా పాక్ సైన్యం విడిచిపెట్టిన అవుట్‌పోస్టుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ప్యాంట్‌లను తాలిబాన్ ప్రదర్శిస్తున్నదని ఆయన రాసుకొచ్చారు.

## గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు

### విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

**న్యూఢిల్లీ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇవాళ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన తన ఎక్స్ అకౌంట్ వేదికగా ఈ అంశాన్ని ప్రకటించారు. 2030లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇది భారత దేశానికి, గుజరాత్‌కు గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పనకు, క్రీడా టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రధాని మోదీ విజన్ నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. అయితే 2036లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనుకుంటున్న భారత్‌కు.. కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ ఓ ప్లాట్‌ఫామ్‌గా నిలిచే అవకాశం ఉన్నది. నవంబర్ 26వ తేదీన స్కాట్‌లాండ్‌లోని గ్లాస్‌గోవ్‌లో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అహ్మదాబాద్ అంశాన్ని పరిశీలించనున్నారు. భారత్ 2010లో ఢిల్లీ వేదికగా కామన్‌వెల్త్ క్రీడలను నిర్వహించింది. అయితే ఆ క్రీడలపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. సరైన ప్లానింగ్ జరగలేదన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో జాప్యం జరిగిందన్నారు. అవినీతి ఆరోపణలు కూడా వచ్చాయి.

## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ





**అహ్మదాబాద్:** గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ శుక్రవారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాత్రమే రాజీమానా చేయలేదు. మంత్రివర్గంలో ఏకైక సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. గురువారం సాయంత్రం సీఎం నివాసంలో కీలక సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్, సీఎం భూపేంద్ర పటేల్ పాల్గొన్నారు. మంత్రులందరిని వ్యక్తిగతంగా వారు కలిశారు. కేంద్ర నాయకత్వం నిర్ణయాన్ని వివరించి వారి నుంచి రాజీనామాలు స్వీకరించారు. కాగా, సీఎం భూపేంద్ర పటేల్ ఈ రాత్రికి గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌ను కలువనున్నారు. మంత్రుల రాజీనామాలను అధికారికంగా సమర్పిస్తారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది. మరోవైపు ఐదారు మంది మంత్రులకు కొత్త మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తున్నది. మిగిలిన పదవులను కొత్తవారితో భర్తీ చేయనున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుల, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడం, ప్రభుత్వంలో కొత్త శక్తిని నింపేందుకు బీజేపీ విస్తృత వ్యూహంలో భాగంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**బీజాపూర్:** మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట బుధవారం లొంగిపోగా... అదే బాటలో మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న కూడా ఇవాళ లొంగిపోయారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌లో సీనియర్ నాయకులు రూపేష్, రనిత సహా 140 మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధమయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్, మాడ్ డివిజన్ కార్యదర్శి రనిత, ఇద్దరు %ణఖ్గాజ% సభ్యులు, 15 మంది %ణఎజ% సభ్యులు సహా మొత్తం 140 మంది మావోయిస్టులు లొంగిపోవడానికి భైరామ్‌గఢ్ వైపు వెళుతున్నారు. వారు ఇంద్రావతి నది అవతలి వైపుకు చేరుకుంటారు. నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం. భైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి. ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరుస ఆపరేషన్‌లతో మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. లొంగుపోక తప్పడం లేదు. కేంద్రంతో చర్చలు జరపాలని పదే పదే యత్నించినా అది విఫలం కావడంతో ఇక లొంగుబాటు ఒక్కటే సరైన మార్గమని ఎంచుకున్న వందల సంఖ్యలో మావోయిస్టులు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేస్తున్నారు. గత రెండు రోజులుగా అగ్రనేతలతో సహా 283 మంది మావోయిస్టులు తాము చేతపట్టిన తుపాకులను, నమ్ముకున్న అడవుల్ని వదిలి సాధారణ జీవితం గడపడానికి సిద్ధమవుతున్నారు.

## బావిలో చనిపోయిన పావురాలు.. కలుషిత నీరు తాగి 60 మందికి అస్వస్థత





**భోపాల్:** చనిపోయిన పావురాలు బావిలో కనిపించాయి. దీంతో కలుషితమైన ఆ బావిలోని నీటిని తాగి 60 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాజోలా గ్రామంలోని బావిలో నాలుగు పావురాల కళేబరాలు కనిపించాయి. దీని వల్ల అందులోని నీరు కలుషితమైంది. కాగా, ఆ బావిలోని నీటిని రాజోలా గ్రామస్తులకు సరఫరా చేశారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలోని 150 కుటుంబాల్లో 60 మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థత చెందారు. ఈ విషయం తెలిసి అధికారులు వెంటనే స్పందించారు. ఆ గ్రామానికి చేరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 120 మంది రోగులకు మందులు అందజేశారు. మరోవైపు ఆ బావిలో చనిపోయిన నాలుగు పావురాలను గుర్తించినట్లు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ హేమకరణ్ ధ్రువే తెలిపారు. ఆ బావి నుంచి నీటి నమూనాలు సేకరించగా కలుషితమైనట్లు తేలిందని చెప్పారు. వెంటనే ఆ బావిని మూసివేసినట్లు తెలిపారు. బావిలోని నీటిని మారుస్తామని అన్నారు. నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంపు ఆపరేటర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వైద్య శిబిరాన్ని మరో రెండు రోజులు కొనసాగిస్తామని వెల్లడించారు. కాగా, ఇదే చింద్వారా జిల్లాలోని పలు గ్రామాల్లో ఇటీవల కోల్డ్‌రిఫ్ దగ్గు మందు వల్ల కిడ్నీలు పాడవటంతో 20 మందికిపైగా పిల్లలు మరణించారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.

# తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్

-మొదటిపేజీ తరువాయి

సూచించింది కూడా. అయితే.. 42 శాతం బీసీ రిజర్వేషన్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్ను.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఇవాళ పరిశీలించింది. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత.. ఈ అంశం హైకోర్టులో పెండింగ్లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలంది. కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో విచారణ యధాతథంగా కొనసాగుతుందని.. అక్కడే తేల్చుకుని రావాలని పిటిషనర్ తరపు లాయర్కు స్పష్టం చేసింది.

**వాదనలు ఇలా..**

తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయి. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించాం. డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాం. గవర్నర్ బిల్లు పెండింగ్లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును పెండింగ్ లో పెట్టారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారు. రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఇందిరా సహాన్ని జడ్జిమెంట్ లో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది




**తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ ను కొట్టేసిన సుప్రీంకోర్టు**

డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి ఎంపరికల్ డేటా సేకరించింది. కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించాం. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచాము. ఇంటింటికి తిరిగి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించాం. సమగ్రంగా , సాంకేతికంగా సర్వే జరిపాం. అన్ని వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరిపాం. ఇండియాలో ఎక్కడ లేని విధంగా ఈ సర్వే నిర్వహించాం. దీనిపైన స్టే ఎలా విధిస్తారు ?. హైకోర్టు మధ్యంతర తీర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవు. వెంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది

బెంచ్ జోక్యం చేసుకుని.. ఎస్టీ ప్రాంతాలలోనే రిజర్వేషన్ల పెంపుకు మినహాయింపులు ఉన్నాయి కదా ? అని ప్రశ్నించింది.

ప్రతివాది మాధవరెడ్డి తరపు లాయర్ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది. షెడ్యూల్డ్ ఏరియా ,గిరిజన ప్రాంతాలలో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుమతి ఉంది. జనరల్ ఏరియాలలో రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచడానికి వీలులేదు. తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించింది. మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించింది. 50 శాతానికి మించకుండా ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించింది. ట్రిపుల్ టెస్ట్ లో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండదు అని అన్నారు.

# మీడియా ముందుకు వెళ్లకండి.. కూర్చుని మాట్లాడుకుందాం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు. అయితే, కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం.

మంత్రి కొండా సురేఖ వ్యవహారం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపింది. తన మాజీ ఓఎస్డీ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు పట్ల మంత్రి సురేఖ కోపంగా ఉన్నట్టు కనబడుతోంది. మరోవైపు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా వ్యవహరించిన సురేఖ ఓఎస్డీపై చట్టపరమైన చర్యలకు సర్కారు యత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి హైదరాబాద్లోని తన ఇంటికి వచ్చిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత అడ్డుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. తమను టార్గెట్ చేశారని, రాష్ట్రంలో రెడ్ల రాజ్యం నడుస్తోందంటూ సుస్మిత మీడియా ముందు ఫైర్ అయ్యారు.

మరోవైపు ఈ వ్యవహారం గురించి తనకేమీ తెలియదని మంత్రి సురేఖ భర్త కొండా మురళి హన్మకొండలో చెప్పారు. తమ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ను కలిసి వివాదం పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు. అదే సమయంలో తన కూతురును ఆయన వెనకేసుకొచ్చారు. కాగా, ఈ వివాదంపై మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి. అటు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కూడా సురేఖ వ్యవహరించిన తీరు పట్ల సీరియస్గా ఉన్నట్టు తెలుస్తోంది. దేవాదాయ శాఖను ఆమె నుంచి తీసేసుకోవాలన్న యోచనలో ఉన్నట్టు సమాచారం.



**అసలేం జరిగింది?**

తన నియోజకవర్గం హుజూర్నగర్లోని డెక్కన్ సిమెంట్స్లోని పనిచేస్తున్న ఓ వ్యక్తిని డబ్బుల కోసం కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ బెదిరించినట్టు మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో అతడిని విధుల నుంచి ప్రభుత్వం తప్పించింది. సుమంత్ను అదుపులోకి తీసుకుని విచారించాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అతడు సురేఖ ఇంట్లో ఉన్నాడన్న సమాచారంతో బుధవారం రాత్రి అక్కడికి వెళ్లారు. జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్లోని తమ ఇంటికి మఫ్టీలో వచ్చిన పోలీసులను సురేఖ కూతురు సుస్మిత అడ్డుకున్నారు. మంత్రి ఇంటికి పోలీసులు ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. ఈలోపు ఇంట్లో ఉన్న సురేఖ, సుమంత్ బయటికి వచ్చి కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**మా ప్రమేయం లేదు**

ఈ నేపథ్యంలో మేడారం జాతర పనులను రోడ్లు భవనాలకు అప్పగిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖ వివాదంపై స్పందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి నిరాకరించారు. డెక్కన్ సిమెంట్ వివాదంలో తన ప్రమేయం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇదే వ్యవహారంలో తనపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి తోసిపుచ్చారు. డెక్కన్ సిమెంట్ వివాదంలో తన ప్రమేయం లేదని అన్నారు.

**తెలంగాణ కేబినెట్ భేటీ**

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, ట్రో ఫేజ్-2 టెండర్లపై మంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. కొండా సురేఖ వివాదం నేపథ్యంలో కేబినెట్ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా, సురేఖకి మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి క్యాబినెట్ మీటింగ్కు హాజరు కావాలని కోరినట్టు తెలుస్తోంది.

**పొంగులేటిపై ఫిర్యాదు!**


అంతకుముందు మేడారం పనుల టెండర్ల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్టు వార్తలు వచ్చాయి. తన శాఖకు సంబంధించిన రూ. 71 కోట్ల విలువైన పనులను తనవాళ్లకు ఇప్పించుకునేందుకు పొంగులేటి ప్రయత్నిస్తున్నారని సురేఖ ఆరోపించినట్టు తెలుస్తోంది. అప్పటి నుంచి పొంగులేటితో ప్రభుత్వ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు.

**మహేష్ గౌడ్ క్లారిటీ**

మంత్రి కొండా సురేఖ వివాదంపై పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ స్పందించారు. ఈ వ్యవహారాన్ని తాను మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఎక్కడో కమ్యూనికేషన్ లోపం కనిపిస్తుందని, తొందరలో క్లారిటీ వస్తుందని మీడియా ప్రతినిధులతో చెప్పారు.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకానున్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది.ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్రెడ్డి కొనసాగుతున్నందున ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి. సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది.గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో



ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే పరీక్షలు మొదలైతే విద్యార్థులకు ఇతర నీట్, జేఈఈ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది.ఇదిలా ఉంటే మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు పెంచాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ. 520, ప్రాక్టికల్స్ ఉండే పరీక్షలకు ఎంపీసీ, బైపీసీ, జువాలజీ గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులకు మొత్తం రూ. 750 వరకు పరీక్ష ఫీజు కింద చెల్లిస్తున్నారు. ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను రేవంత్ సర్కార్ ఆమోదిస్తే ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ. 600, ప్రాక్టికల్స్ ఉన్న పరీక్షలకు రూ. 875 వరకు ఫీజు పెరిగే అవకాశం ఉంది.

## డిసెంబరు 1 నుంచి 9వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**కొత్త వ్యవసాయ కళాశాలలు**

అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు..**

డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మంత్రి మండలి నిర్ణయించింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## 'బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు'

-మొదటిపేజీ తరువాయి

మద్దతు ఇస్తున్నాం. బంద్ విజయవంతం కావాలి. బీసీ బంద్తో కనువిప్పు కలగాలి. అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు. రాహుల్ గాంధీ ఎవరి వాటా వారికి నినాదం.. ఉద్యమంగా మారింది. రాహుల్ గాంధీ నినాదం గొప్ప వరం బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పరంగా పోరాడుదాం. రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రిజర్వేషన్ల 9 వ షెడ్యూల్ చేర్చే విషయంలో ప్రధాని మోదీని అడిగేందుకు బీజేపీ నేతలు ఎందుకు జంకుతున్నారు. బీజేపీ బిఆర్ఎస్లో పాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. సిఎం రేవంత్,నాకు ఉన్న సఖ్యత దేశంలో ఎక్కడా లేదు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ ఎనలేని కృషి చేస్తున్నారు' అని స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఫోటో లేకుండా కవిత యాత్ర

**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేరుగా ప్రజల వద్దే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట పేరుతో రాజకీయ యాత్ర మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ ప్రయాణాన్ని.. తన లక్ష్యాలను కవిత మరోసారి వివరించారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఆరోపణలు, విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గులాబీ పార్టీ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. కవిత కూడా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ప్రజల వద్దే తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు.జాగృతి జనం బాటకు సంబంధించి కవిత సంచలన విషయాలను వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడానికి తాను ఈ యాత్ర చేపడుతున్నట్టు కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటుపడిపోయిందని.. ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని.. ప్రభుత్వ పెద్దలు మాత్రం రైజింగ్ తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో చెప్పడానికి తాను ఈ యాత్ర చేస్తున్నట్టు కవిత పేర్కొన్నారు. రాజకీయంగా కూడా తన స్థానాన్ని తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరం చేసుకోవడానికి అడుగులు వేస్తున్నట్టు కవిత వెల్లడించారు. యాత్రకు సంబంధించి విధివిధానాలు మరికొద్ది రోజుల్లో వెల్లడిస్తానని కవిత పేర్కొన్నారు.యాత్ర చేస్తున్న నేపథ్యంలో కవిత కెసిఆర్ ఫోటోలు లేకుండానే ప్రజల ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది విలేకరులు కవిత ఎదుట ప్రస్తావించారు. దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం చెప్పింది." కెసిఆర్ లాంటి వ్యక్తి కడుపున పుట్టడం జన్మజన్మల అదృష్టం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప అటువంటి భాగ్యం కలగదు. నాకు అది దక్కింది. కాకపోతే ఇప్పుడు రాజకీయంగా దారులు వేరయ్యాయి. అలాంటప్పుడు కేసీఆర్ పేరు చెప్పడం అనేది నైతికంగా సరైనది కాదు. చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకునే దుస్థితి నాకు లేదు. నేను వేరే దారి చూసుకుంటున్న. గతంలో జాగృతి సంస్థను ఏర్పాటు చేసినప్పుడు నేను కేసీఆర్ ఫోటో పెట్టలేదు. జయశంకర్ సార్ ఫోటో మాత్రమే వాడుకున్నాం. రాజకీయంగా ఆలోచనలు వేరే విధంగా ఉన్నప్పుడు కెసిఆర్ ను స్మరించడం సరైన విధానం కాదని" కవిత క్లారిటీ ఇచ్చారు.ఇటీవల కవిత జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత జాగృతి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. జిల్లాలలో పలు కమిటీలను ఏర్పాటు చేశారు. వారి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడిక జిల్లాల బాటను మొదలుపెట్టారు కవిత. ఈ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ బలమైన రాజకీయ పునాదులు వేసుకునేందుకు ఆమె అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తన యాత్రకు సంబంధించి శ్రేణులకు కవిత దిశా నిర్దేశం చేశారు. అడుగులుగా ఆరోపణలు చేయకుండా సెటిల్డ్ గా మాట్లాడుతున్నారు కవిత. అందువల్లే మీడియా కూడా ఆమె వార్తలకు విపరీతమైన ప్రయారిటీ ఇస్తోంది

## చిచ్చు పెడుతున్నాడని.. పొగ బెట్టారు

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. నిన్న మేడారం అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. అంతకుముందు అభివృద్ధి పనులకు సంబంధించి తను చెప్పిన వారికి కేటాయింపు జరగడంలేదని సురేఖ అంతర్గతంగా వ్యాఖ్యానించినట్టు మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. దీనికి తోడు కొండా దంపతులు ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ ప్రవేశం చేశారని.. కొండా దంపతులతో సీరియస్ గా మాట్లాడారని ప్రచారం కూడా జరిగింది. గులాబీ పార్టీకి చెందిన మీడియా ఈ వార్తలకు విరితమైన ప్రయారిటీ ఇచ్చింది. ఇవన్నీ నిజం కాదని.. ఊహాగానాలు మాత్రమేనని కొండా క్యాంప్ పేర్కొంది.ఇదంతా జరుగుతుండగానే కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సురేఖ ప్రైవేట్ ఓ ఎస్ డి సుమంత్ ను ఆ పదవి నుంచి తొలగించింది. సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలో డిప్యూటేషన్లు, బదిలీలు మొత్తం సుమంత్ చెప్పినట్టే జరుగుతున్నాయని తెలుస్తోంది. దీనికి సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు వినిపించాయి. సుమంత్ ఏకంగా ఐఏఎస్ స్థాయి వ్యక్తులకు ఆర్డర్లు వేసేంతగా ఎదిగారని ఆరోపణలు వినిపించాయి. పాలనాపరమైన వ్యవహారాలలో సుమంత్ కలగచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకొని సుమంత్ ను పక్కన పెట్టారు.సుమంత్ ను పీసీబీ టెర్మినేట్ చేసేది. దేవాదాయ, అటవీ శాఖలలో తన స్థానాన్ని ఆయన దుర్వినియోగం చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడారం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పనుల విషయంలో సురేఖ, శ్రీనివాస రెడ్డికి మధ్య విభేదాలు ఏర్పడేందుకు కారణం అతడేనని తేలింది. సరిగ్గా 2023లో డిసెంబర్ నెలలో సుమంత్ ఓ ఎస్ డి గా నియమితులయ్యారు. ఆయన కాంట్రాక్ట్ ను 2025 వరకు పొడగించారు. తనకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు.. తెర వెనుక ఇతర వ్యవహారాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతనిపై వేటువేసింది.సుమంత్ ను తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అటవీ శాఖలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్నత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. చివరికి ఆ శాఖలో పనిచేస్తున్న పెద్ద పెద్ద స్థాయి అధికారులకు కూడా సుమంత్ ఆదేశాలు ఇచ్చేంతగా ఎదిగిన నేపథ్యంలో.. వారంతా కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.

## సంపాదకీయం

# దారిద్ర్య నిర్మూలనలో పాలకుల నిర్లిప్తత

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా ఏటా ఓ రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం' ప్రతి ఏటా అక్టోబర్ 17న నిర్వహించ బడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని, పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని "పేదలు" అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి, ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవ కాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి'. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు, వారికి విద్య, వైద్యం, రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ, ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జూలైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు "పేదలకు బాగానే అందు తున్నాయి. కానీ, నిరుపేదలకు అందడం లేదు". కొందరి గుప్పిట్లోనే సంపద 'దారిద్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ. 135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే, 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే, 2015 నాటికి అది 10 శాతానికి తగ్గింది. 2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సాను కూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం, వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరు ద్యాలతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవస రానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రెడిట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరి కానికి అడ్డుకట్ట వేయడంలో దారుణ వైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడికి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపు కొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ, ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించక పోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి బాధా సర్పదష్టులనూ విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు, పంటలు విరగ పండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పని చేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50 నుంచి శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత దేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా... ఏళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించ లేక పోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తర వాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప జేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలా కుతలమయ్యే పేదలకు కనీసాదాయ పథకం ఎంతో కొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతో ముఖ్యం.

## వైద్యశాస్త్రంలో అద్భుతం

# అనస్థీషియా ఆవిష్కరణ

ప్రపంచ అనస్థీషియా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 16న నిర్వహించ బడుతుంది. తొలిసారిగా అనస్థీషియా (మత్తుమందు) ఇచ్చి శస్త్రచికిత్స చేసిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ అనస్థీషి యాలజిస్టుల సంఘం ద్వారా ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్16 న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ సొసైటీస్ ఆఫ్ అనస్థీషియాలజిస్టుల ద్వారా ప్రతి సంవత్సరం ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని జరుపుకునే క్రమంలో 150 కంటే ఎక్కువ దేశాల నుండి అనస్థీషియా లజిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 134 కంటే ఎక్కువ సంఘాలు పాల్గొంటాయి. పూర్వకాలంలో శస్త్ర చికిత్స అనంతరం పుట్టే నొప్పిని తగ్గించేదిగా ఆల్కహాల్ (మదిర) ను గుర్తించి శస్త్ర చికిత్స చేయించుకునే రోగికి ...6వ శతాబ్దానికి చెందిన ఆయుర్వేదానికి చెందిన శస్త్ర చికిత్సకుడు, అపర ధన్వంతరి సుశ్రుతుడు సురాపానం చేయించే వాడు. భరించలేని చాలా నొప్పికి ఉప శమనంగా వైద్యులు, నర్సులు కాకుండా ఇతర మనుషులు గట్టిగా పట్టుకుంటే శస్త్ర చికిత్స చేసేవారు. అమెరికాలోని మసెచ్యూసెట్ ఆసుపత్రిలో 1846 అక్టోబర్ 16వ తేదీన విలియమ్స్ థామస్ గ్రీన్ మార్టన్ అనే వైద్యుడు గిల్బర్ట్ అబోట్ అనే రోగిపై ఈథర్ వాయువును ప్రయోగించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో మసాచుసెట్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో 1846 అక్టోబర్ 16న గిల్బర్ట్ అంబార్టు గొంతుకు శస్త్రచికిత్స చేసేందుకు... విలియమ్స్ థామస్ గ్రీన్ మార్టన్ అనే వైద్యుడు ప్రముఖ దంత వైద్యుడు జాన్‌కొలిన్స్‌తో కలిసి ఈథర్ మత్తు మందు ఇవ్వగా, హార్వర్డ్ మెడికల్ స్కూల్ మొదటి డీన్ అయిన జాన్ కాలిన్స్ వారెన్, అబాట్ మెడలోని కణితి భాగాన్ని నొప్పిలేకుండా తొలగించగా, అలా దిగ్విజ యంగా ఆపరేషన్ చేశారు. ఈథర్. సల్ఫూరిక్ యాసిడ్, ఆల్కహాల్ మిశ్రమాన్ని సంశ్లేషణను ఇందుకు ఉపయోగిం చారు. 1860ల నాటికి మత్తు మందు విస్తృతంగా వాడకంలోకి వచ్చింది. 1860ల్లో యాంటీ సెప్టిక్ పద్ధతుల కనిపెట్టిన తర్వాత ఆపరేషన్లు మరింత సులువుగా మారాయి. ఈ పరిణా మం వైద్యశాస్త్రంలో అద్భుతం ఆవిష్కరించడమే గాకుండా మత్తు వైద్య విభాగంలో విప్లవాత్మ కమైన మార్పులకు నాంది పలికింది. ఇది వైద్య చరిత్రలోని అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటిగా నిలిచి పోయింది. ఆ విజయాన్ని పురస్కరించుకుని అప్పటి నుంచి ఏటా అదే రోజున ప్రపంచ అనస్తీషియా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. సాధారణ మత్తు (అనస్థీషియా) ను నియంత్రితంగా స్పృహను కోల్పోయేలా చెయ్యడానికి ఉపయోగిస్తారు, దీనిని శస్త్రచికిత్సలు నిర్వహించవలసిన అవసరం ఉన్నపుడు ఉపయోగిస్తారు. అనస్థీషియా వైద్య ప్రయోజనాల కోసం ఇవ్వబడేది, ఇది



తాత్కా లికంగా స్పర్శను అలాగే స్పృహను కోల్పోయేలా చేస్తుంది. ఆపరేషన్ సమయంలో అనస్థీషియా ఉపయో గించడం వల్ల రోగి నిద్రాణ స్థితిలో ఉంటాడు. నరాల ద్వారా సంకేతాలు బదిలీకావడాన్ని అనస్తీటిక్స్ నిరోధిస్తాయి, తద్వారా మెదడు నొప్పిని గుర్తించే అనుభూతిని నిరోధిస్తాయి. ఆపరేషన్ సమయం, శరీర భాగం, వైద్య పరిస్థితి, రోగి వయస్సు తదిత రాలను బట్టి మత్తు ఇచ్చే విధానాన్ని ఎంపిక చేసుకుంటారు. సాధారణ అనస్థీషియాలో... రోగులు అపస్మారక స్థితిలో ఉంటారు, ఏమీ అనుభూతి చెందరు. స్థానిక అనస్థీషి యాలో... రోగి శస్త్రచికిత్స సమయంలో మెలకువగా ఉంటాడు, నిర్ణీత ప్రాంతాన్ని తిమ్మిరి చేయడానికి మందులు ఇంజెక్ట్ చేయ బడతాయి. ప్రాంతీయ అనస్థీషియాలో... రోగులు మేల్కొని ఉంటారు. శరీర భాగాలు తిమ్మిరిగా ఉంటాయి. మానిటర్డ్ అనస్థీషియా కేర్ అనేది స్థానిక అనస్థీషియాతో పాటు మత్తు, అనల్జీసియాతో పాటుగా డయాగ్నస్టిక్ లేదా థెరప్యూటిక్ విధానాల కోసం సురక్షితమైన విధానంగా మత్తు, రోగి యొక్క ఆందోళనను తగ్గించే చర్యలు, సమర్థవంత మైన నొప్పి నియంత్రణకు ఉపకరిస్తుంది. బాయల్స్ అనే అనస్థీషియా మిషన్ కనిపెట్ట బడ్డాక, ఈ మిషన్ అనస్థీషియా విభాగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చింది. దీని ద్వారా ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ అనస్థీషియా వాయువులను నిర్దిష్టమైన ప్రమాణంలో రోగి శరీరంలోకి పంపించడానికి అవకాశం ఉంటుంది. మత్తుమందు డాక్టర్లు ఉపయోగించే అనేక పరికరాలు రోగి పల్స్, బీపీ, ఆక్సిజన్ స్థాయిలు, కార్బన్‌డైయాక్సైడ్లలను నిరంతరం పర్యవేక్షిం చడానికి సాయం చేస్తున్నాయి. రోగులకు ఆపరేషన్లు నిర్వహిం చడంలో అనస్థీషియా వైద్యులే కీలక పాత్ర పోషిస్తారు. చిన్న శస్త్ర చికిత్సలు మొదలు కొని అతి క్లిష్టమైన మెదడు, గుండె, ఊపిరి తిత్తులు, కాలేయం, మూత్ర పిండాలు, అవయవాల మార్పిడి, కీళ్ల మార్పిడిని సునాయసంగా చేస్తున్నారు. అంటే ఐసీయూ, ప్రకృతి వైపరీత్యాలు, దీర్ఘకాలిక నొప్పుల నివారణలోనూ అనస్థీషియా వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారు. రోగులకు శస్త్ర చికిత్సకు ముందు సంరక్షణకు అనస్థీటిస్టులు బాధ్యత వహిస్తారు. ఆపరేషన్ థియేటర్లలో రోగికి మత్తు ఇవ్వడమే గాక అత్యవసర విభాగాల్లో వెంటిలేటర్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం, ఆఖరి క్షణాల్లో రోగులకు శ్వాస, రక్త ప్రసరణ పునరుద్ధరించడం లో మత్తు వైద్యసేవలు ప్రధాన భూమిక పోషించడం ద్వారా క్రిటికల్ కేర్ విభాగంలో కీలకంగా మారింది. ప్రమాదాలు సంభవిం చి నప్పుడు ట్రామాకేర్ లోనూ, ప్రకృతి విలయాల్లోనూ, మాస్ క్యాజువాలిటిల్లో ముఖ్య భూమిక పోషించడం ద్వారా వైద్యరంగంలో అనస్థీషియా వైద్యులు కీలకంగా మారారు.

# పోషకాహార లోపంతోనే అనారోగ్యం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. 1945 అక్టోబర్ 16న ఐరాస ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించ బడింది. అయితే ఈ కార్యక్రమాన్ని మొదటిసారి 1981లో జరుపు కున్నారు. ఈ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని మనం చెయ్యాల్సిందల్లా ఒక్కటే ఆహారాన్ని వృధా చేయరాదు. ప్రజల్లో ఈ విషయంలో చైతన్యం నింపాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 1945 అక్టోబర్ 16న 'ఆహార, వ్యవసాయ సంస్థ' ను ప్రారంభిం చారు. ఈ సంస్థను ఆంగ్లంలో %ఖీూూ% అంటారు. అంటే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. అప్పటి నుంచి ఇదే రోజున ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు



గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాత్రంత్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహా వృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమ్రగ విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

# విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న కి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సోమవారం సాయంత్రం తమ స్వగ్రామం మాదాయపల్లి వెళ్లేటప్పుడు ప్రవేట్ పాఠశాల బస్సు అతివేగంతో రావడంతో బులోరో వాహనంలో వెళ్తున్న విద్యార్థినిలు, మది గట్ల ప్రసన్న, గుల్ల గౌతమి ఇద్దరు చేతులు ఫ్యాక్చర్ అవడంతో ప్రసన్న గాంధీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి వెల్జాల్ మరియు మాదాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ హాస్పిటల్ లో ప్రసన్నను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించడం జరిగింది. అనంతరం ప్రసన్న చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు 5000 రూపాయలు సహాయం అందించారు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 5000 రూపాయలు సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ధర్మకర్త మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో



చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి, మల్లి కేడీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్, నాయకులు కృష్ణయ్య గౌడ్, మాదాయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీనివాస్ గౌడ్, యాదయ్య, ఆంజనేయులు, భాస్కర్, ముది గొండ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** సింగరేణిలో జీఎం గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన అధికారికి తోటి అధికారులు ఘనంగా సత్కరించారు.గురువారం ఆర్ జీవన్ జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ హాజరై ఈ నెలలో పదవి విరమణ పొందనున్న కార్పోరేట్ హెచ్ ఆర్ జీఎం డి.వెంకటరమ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు.జ్ఞాపిక బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమ రెడ్డి సింగరేణి లోనే కీలకమైన (హెచ్ ఆర్.డి)లో కార్పోరేట్ లో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని,విధులలో ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జియం చంద్రశేఖర్,ఏరియా ఇంజినీర్ రామ్మోహన్,ఏజంట్ యల్.రమేష్,ఏరియ రక్షణ అధికారి సాయి ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఇతర అధికారులు శివ నారాయణ,లక్ష్మిరాజు,దినిల్ కుమార్ హనుమంతరావు వీరారెడ్డి,వేణు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలి

జీఎం కు బిఎం ఎస్ నాయకులు మెమోరాండం.



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం ఏరియా1 జి ఎం లలిత్ కుమార్ కి సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ యూనియన్ అధ్యక్షులు మెమోరాండం అందజేసిన యాదగిరి సత్త య్య మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పదోన్నతులు కల్పించాలని అన్ స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు సెమి స్కిల్డ్ ఇవ్వాలని సెమి స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, స్కిల్డ్ లో పనిచేస్తున్న కార్మికులకు హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. కార్యక్రమం లో బండారి శ్యాంసుందర్ ,గుండెబోయిన భూమయ్య, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, గూడెపు వినోద్, సుంకరి సురేష్, సాయి భరత్, భూసారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూత




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** కే.నరసింహ చారి చారిటబుల్ ట్రస్ట్ నుండి పాలకొండ గ్రామానికి చెందిన ఆంజనేయులు, లక్ష్మి దంపతుల కూతురు అఖిల ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ సీటు పొందింది కానీ కుటుంబానికి పరిస్థితి వల్ల 40 వేల ఫీజు చెల్లించలేక జైన్ కాలేదు ఈ విషయం తెలిసిన ట్రస్ట్ చైర్మన్స్ కే. గిరిధర్ చారి మరియు కే నరేందర్ చారి విద్యార్థికి కళాశాల ఫీజు కొరకు 20000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసు, బీసీ విద్యార్థి సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్, వినయ్, నరేష్ లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ విజయవంతం




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** ఎన్సీఈఆర్టీ నేషనల్ కల్చరల్ రీసెర్చ్ సెంటర్ ఉదయపూర్ లో ముగింపు 10 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో ఎన్ సి ఈ ఆర్ టి అసిస్టెంట్ డైరెక్టర్ అశుతోష్ పాల్గొని రాష్ట్రంలో స్థానిక చారిత్రాత్మక మరియు ప్రకృతికపరమైనటువంటి పరిరక్షణ విష యంలో విద్యార్థులను అవగాహన పరచాలని, స్థానిక చారిత్రక కట్టడాలను సంరక్షించుకోవాలని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సిసిఆర్టి ఉదయపూర్ డైరెక్టర్ అభిషేక్ మరియు అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాధిక సుజాత ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ ద్వారా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది.

# బీసీ సంఘాల బంద్ కు మద్దతు

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి మద్దతు తెలియజేస్తుంది. సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంత మంది మాకు అంత వాటా జనాభా తమాషా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న రిజర్వేషన్లను ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో ఒకపక్క చేస్తున్నట్టే నటించి మరోపక్క కోర్టులో స్టేలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తూ బీసీలను మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బంధు కాలు ఇచ్చిందో దాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం.

## మాటూర్ గ్రామంలో ఈ కే వై సీ సర్వేను పర్యవేక్షించిన యం పీ డి ఓ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** గ్రామం మాటూర్ మండల రాయికోడ్ జిల్లా సంగారెడ్డి మాటూర్ గ్రామంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ వర్కర్స్ కు సంబంధించిన ఈ కే వై సీ సర్వేను పర్యవేక్షించిన యం పీ డి ఓ మహమ్మద్ మసూద్ షరీఫ్ ఈ కేవైసీ గురించి తెలిపారు అందరూ చేసుకోవాలే జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి తప్పనిసరి నీకే వచ్చి చేసుకోవాలి మరియు ఎ పి ఓ రమేశ్ పంచాయతీ కార్యదర్శి జావేద్ పాషా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ సీనియర్ మెట్ బేగారి తిపన్న మరియు ఈ జి స్ వర్కర్స్ బేగారి ప్రవీణ్ శివకుమార్ చంద్రయ్య పాల్గొనటం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల వాయిదాకు బిజెపి బీఆర్ఎస్ పార్టీలే అడ్డు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** దశాబ్దాల కాలం నుంచి సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకురావాలన్న ఆలోచనతో 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ బి సి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి రాజ్యాధికార దిశలో తీసుకురావాలన్న ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కులగణ ఆధారంగా ప్రత్యేక జీవో ద్వారా శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కి ఆమోదం కోసం పంపిస్తే బి జేపీ నాయకులు కనీసం గవర్నర్ ను కలిసి ఆమోదం కోసం ఒత్తిడి తేలేదు దీంతో పాటు ఢిల్లీలో పెద్ద మొత్తాన ఆందోళన చేసిన బిజేపీ బి ఆర్ఎస్ నాయకులు ధర్నాకు రాలేదు ప్రయత్నం చేయలేదు కనీసం న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ కూడా వేయలేదు దీంతో రెండు పార్టీలకు బి సి ల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది బి సి సంఘాలు కూడా ఎందుకు ఈ రెండు పార్టీలను నిలదీయలేదు అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు తిరిగి కాంగ్రెస్ పార్టీనే విమర్శించడం ఎంతవరకు సమంజసం ఒక పక్క స్థానిక సంస్థల ఎన్నికలు కాకపోవడంతో గ్రామాలలో సమస్యలు పెరిగి ప్రభుత్వానికి ఎంతో ఇబ్బందులు గురిచేస్తున్న ఆ ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ ఆశావాహులు ప్రజలతో మమేకమై తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం బి సి లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా ఇవ్వాలని దాని తర్వాతనే ఎన్నికలు జరపాలని ఎన్నో ప్రయత్నం చేస్తున్న కొందరు కాంగ్రెస్ నిజాయితీ ఎండగట్టము సరైనది కాదు న్యాయస్థానంలో చట్టపరమైన ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పార్టీ పరంగానైనా బిసిలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంతో స్థానిక సంస్థలలో ఎన్నికల బి సి లకు 42 శాతం ఇచ్చి తీరుతాం

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో దాసరి పోచమ్మ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు అలాగే గౌరీ జ్యువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమి రెడ్డి పాండురంగారెడ్డి వాళ్ల తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమిరెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి మరియు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలను పంపించడం జరిగింది. మరియు స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 1000 మొత్తం 9000వేల రూపాయలను మృతురాలి కుమారులు దాసరి చెన్నయ్య మరియు మల్లయ్య లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు కాలరి నరసింహ, కదారి యాదయ్య, ఆర్ సి కన్వెన్షన్ కాలూరి రామచంద్రి మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని చుక్కపూర్ గ్రామ పంచాయతికి చెందిన శ్రీశైలం తండ్రి, జంగయ్య గత వారం రోజుల అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది చుక్కపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మలేష్ ద్వారా తెలుసుకొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉపల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు మరియు ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కాపూర్ ఎంపీటీసీ మాజీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం చుక్కపూర్ రైతు కమిటీ మాజీ అధ్యక్షులు మల్లా రెడ్డి,చుక్కపూర్ గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కాలూరి మలేష్, దారుల కృష్ణ, దోడి కృష్ణయా, మలేష్, కృష్ణ,కాలూరి వీరేష్, బౌనేశ్వర్, కృష్ణ, శ్రీను, తదితరులు నివాళు లు అర్పించారు.

# 18 న జరిగే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి

### అఖిలపక్ష పార్టీల జేఏసి పిలుపు బీసీ సబ్ ప్లాన్ అధ్యక్షుడు మేకల రాజేందర్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్ర బిసి జేఏసీ పులుసు మేరకు తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కల్వకుర్తి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ శిబిరం వద్ద తెలంగాణ బంద్ పోస్టర్ ని విడుదల చేశారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది.అదేవిధంగా బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఐక్యంగా అందరిని కలుపుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్,బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాజేందర్, బహుజన మేధావి కానుగుల జంగయ్య, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సిపిఐ పరుష రాములు , ఎమ్మార్పీఎస్ వీరస్వామి,శేఖర్, ఊరుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎల్లయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, ఇస్తారీ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీబంద్ కు ఎన్ఎఫ్ ఐడబ్ల్యూ సంపూర్ణ మద్దతు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** భారత జాతీయ మహిళా సమైక్య రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షురాలు మడికొండ ఓదమ్మ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి, ఆసాల రమ మాట్లాడుతూ... అగ్రకుల దురహంకారంతో కేంద్రంలో బిజెపి మోడీ సర్కార్ బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే యోచన విరమించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 42% సాధనకు బీసీ జేఏసీ ఈనెల 18న తలపెట్టిన 'బంద్'కు ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ సంపూర్ణ మద్దతు తెలిపారు అసెంబ్లీలో ప్రభుత్వం ఏకగ్రీవంగా ఆమోదించిన 42% రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించి ఉంటే హైకోర్టు రిజర్వేషన్ బిల్లును కొట్టేసేది కాదన్నారు. దీనికి పూర్తి బాధ్యత బిజెపిదే అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలకు వ్యతిరేకిగా మారిన బిజెపిని ప్రజలు గద్దెద్దించాలి అని 8 మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా బీసీల 42% రిజర్వేషన్ అమలుకు కేంద్రాన్ని బిజెపి ఎంపీలు ఒప్పించకపోవడం సిగ్గుచేటైన విషయం అని, బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని హెచ్చరించారు. బందుకు మద్దతు ఇవ్వటమే గాక ప్రత్యక్షంగా ఎన్ఎఫ్ డబ్ల్యూ సభ్యులు పాల్గొంటామన్నారు. పార్టీలకతీతంగా బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొని బందును విజయవంతంచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు యాసర్ల తిరుమల, నగర నాయకు రాళ్లు గోసిక రాజేశ్వరి, దుబాసి రేణుక, చింతల సుజాత, కటుకూరి భాగ్యలక్ష్మి ఎండి నస్రిన్ లు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ ఉద్యోగి అకౌంట్ కి 9 లక్షలు జమ



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** టి యస్ సి పి యస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.యం. చంద్రకాంత్ మాట్లాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొండయ్య కి రావాల్సిన రిటైర్మెంట్ బకాయిల్లో వెంటనే స్పందించి నిన్న 9 లక్షల రూపాయలు తన అకౌంట్ లో జమ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు అందుకు సహకరించిన జిల్లా అధికారులకు ముఖ్యంగా మీడియా మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా జిల్లాలో పలు శాఖలలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ రిటైర్మెంట్ లాభాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాట్యుటీ, పింఛన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జిపిఎఫ్. జి ఎల్ ఎస్ తదితరాలు సమయానికి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రిటైర్మెంట్ అయ్యి 1 నుంచి 2 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ హక్కుగా రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం నుంచి రాకపోవడంతో ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత ప్రశాంతంగా ఉండాల్సిన శేషజీతం అనేక ఆర్థిక,మానిషిక ఇబ్బందులతో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో సతమవుతూ కనీసం హాస్పిటల్ ఖర్చులకు కూడా అప్పులు చేస్తూ మరొకరిపై ఆధారపడాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నది ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కొందరు ఉద్యోగులు తమ పిల్లల పెళ్లిళ్ల కోసం, ఇల్లు నిర్మాణం కోసం,చదువుల కోసం చేసిన అప్పులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో తీర్చుదామానుకొని తీరా రిటైర్మెంట్ తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోయారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఇనాయత్, శాంసన్,భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు రాగవేందర్ రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పండ్లు పంపిణీ.



**అగ్నిధార పెద్దపల్లి అక్టోబర్ 16** బొంకూరి సంతోష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం, నిఖిత్ ఆద్వర్యంలో గురువారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ తన కొడుకు ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం ద్వారా చేసిన సేవతో తన కుమారుడి ఆత్మకి శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వార్డు అధికారులు అంకిత భావంతో పని చేయాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**



**అగ్ని ధార న్యూస్, (రామగుండం):** ప్రజలకు మున్సిపల్ సేవలు సమర్థంగా అందించడానికి వార్డు అధికారులు మరింత అంకిత భావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ ఫీజులు లక్ష్యం ప్రకారం వసూలు చేయాలని సూచించారు.భారీ బకాయలు ఉన్న వారికి రెవెన్యూ రికవరీ చట్టం కింద నోటీసులు జారీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.డివిజన్ లో పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరిగేలా చూడాలని,మున్సిపల్ సేవలకు సంబందించి గమనించిన సమస్యలు,ప్రజలు దృష్టికి తెచ్చిన ఇబ్బందులను త్వరితగతిన సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమయ్యేలా చూడాలని,నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే మెటీరియల్ స్వాధీనం చేసుకొని జరిమానా విధించాలని,బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆర్ ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ఆర్ ఐ లు శంకర్ రావు,ఖాజా పాల్గొన్నారు.

# వైభవంగా రాందడియ దేవాలయ భోగ్ బండార్ ఉత్సవాలు





### ఉత్సవాల్లో పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలం బాలాజీ నగర్ తండాలో రాందడియ దేవాలయ ప్రాంగణంలో హాథీరాం మహారాజ్ మఠం పరిరక్షణ కార్యక్రమానికి మద్దతుగా ఏర్పాటు చేసిన భోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయంలో పూజ కార్యక్రమం నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన తదనంతరం ఆయన మాట్లాడుతూఎంతో గొప్ప ప్రాచీన ప్రసిద్ధి గాంచిన గిరిజనుల ఆరాధ్యులు హాథీరాం బాబా మఠానికి సంబంధించిన వివిధ వార్తల నేపథ్యంలో మఠం పరిరక్షణకై గిరిజన సోదరులు 18వ తారీఖు తిరుపతిలో తలపెట్టిన భోగ్ బండార్ కార్యక్రమం విజయవంతమై హాథీరాం మహారాజ్ మఠం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందాలని, హాతీరాం మహారాజ్ ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ తో పాటు మాజీ సర్పంచ్ లు బిచ్యా నాయక్, నరేందర్ నాయక్ శివాజీ,రచ్చ శ్రీరాములు స్థానిక నాయకులు రాజు నాయక్,రెడ్య నాయక్ జైపాల్, రమేష్,రాము నాయక్, పాండు,గణేష్,బద్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు,మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సింగరేణి లో కార్మికులను వేదింపులకు గురి చేస్తే గుర్తింపు సంఘం ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మిక వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్న అధికారులను కార్మికులే తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.ఎస్.పి లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ... వన్ సి.ఎస్.పి లో అధికారులు కొంత మంది కార్మికులను,సూపర్ వైజర్ లను ఏర్పాటు చేసుకొని వారిని ఇన్ ఫార్మర్ లుగా, గూడ చారులు గా వాడుకుంటూ విధులు నిర్వహిస్తున్న కార్మికుల పై ఫోటోలు, వీడియోలు తీసి వారిని మానసికంగా వేదింపులకు గురిచేయడం ఏం విధానమని వారు మండి పడ్డారు, ఇది ప్రభుత్వ రంగ సంస్థ అని, ప్రైవేటు సంస్థ లాగా వ్యవహరిస్తూ కార్మికుల ను వేదింపులకు గురి చేస్తే సహించేది లేద హెచ్చరించారు. వన్ సి.ఎస్.పి అధికారులు నియంత లాగా వ్యవహరిస్తూ వారికి నచ్చిన కార్మికులను ఎలాంటి విధులు అప్పుచెప్పకుండ ఉచితంగా మస్టర్లు ఇస్తూ ఇన్ ఫార్మర్ లు గా, గూడ చారులు గా పెట్టుకొని కార్మికుల విధుల్లో జోక్యం చేసుకుంటూ వారిని మానసికంగా వేదింపులకు గురి చేయడం ఏం విధానమని వారు అధికారుల ను ప్రశ్నించారు, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అధికారుల పై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని లేనిచో కార్మికులే వారిని తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని, కార్మికుల కు ఏఐటియుసి అండగా ఉంటూ పోరాటాలు చేస్తుందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమే నని సంస్థ రక్షణ కోసం కృషి చేస్తున్న సంఘం ఏఐటియుసి మాత్రమేనని, సంస్థ లో కార్మికుల కు అన్యాయం జరిగితే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని వారన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి డిపార్ట్మెంట్ ల ఇంచార్జీ సయ్యద్ సోహేల్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, డిపార్ట్మెంట్ నాయకులు బి.సమ్మయ్య, జానీమియా రాజేశ్వరరావు సుభాష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం హర్షణీయం

**- మంథని ఎంఈఓ దాసరి లక్ష్మి**



**అగ్నిధార న్యూస్ మంథని :**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథని మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలను గురువారం వితరణ చేయడం జరిగింది. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి వివిధ ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్రంలో విద్యాభివృద్ధిని పెంచే కార్యక్రమంలో మహిలాన్ ఫార్మసీ ల్యాబ్ హైద్రాబాద్ స్వచ్ఛంద సంస్థలు కూడా పాలు పంచుకోవడం సంతోషించదగ్గ పరిణామమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించే విధంగా స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, అలాంటి ప్రయత్నంలో భాగంగానే గురువారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో ఇట్టి డ్యూయల్ డెస్క్ బెంచ్ లను మంథని మండల ప్రభుత్వ పాఠశాలలకు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు మోసం శ్రీనివాస్, జె సురేష్ కుమార్, ఈదులపల్లి నరసింహారావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లయ్య, ఉపాధ్యాయులు భరత్ రెడ్డి, ఎర్రం రమేష్, వకులాభరణం నరేష్, రాజ్ పవన్, మంథని మండల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సౌభాగ్య డిపాజిట్ పథకంతో సౌభాగ్యం మీ ఇంటికి

**- సహకార బ్యాంకులో మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకం**

**- 333 రోజులకు 8.5శాతం అత్యధిక వడ్డీ రేటు**



**అగ్నిధార న్యూస్ మంథని :**ది కరీం నగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న సౌభాగ్యలక్ష్మీ ప్రత్యేక డిపాజిట్ పథకంతో మహిళల ఇంటికి సౌభాగ్యం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. డిపాజిట్ సేకరణలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిపాజిట్ల పై ప్రచారం చేస్తూ డిపాజిట్ల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ... సహకార బ్యాంకులో సాధారణ పౌరులకు 8 శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నామని తెలిపారు. పరిమిత కాలం ఉండే ఈ సదా అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డీఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మోత్కూరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 13 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు

సెప్టెంబరులో మన దేశ ఎగుమతులు 6.74% వృద్ధితో 36.38 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు ఏడాది క్రితం 58.74 బి.డాలర్ల నుంచి 16.6% పెరిగి 68.53 బిలియన్ డాలర్లకు చేరాయి. ఫలితంగా వాణిజ్యలోటు 32.15 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది 13 నెలల గరిష్ఠస్థాయి. పసిడి, వెండి, ఎరువుల బిల్లు భారం పెరగడం ఇందుకు కారణమని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఏప్రిల్-సెప్టెంబరు నెలల్లో మొత్తం ఎగుమతులు 3.02% పెరిగి 220.12 బి.డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 4.53% అధికమై 375.11 బి.డాలర్లకు చేరాయి. ఫలితంగా వాణిజ్యలోటు 154.99 బి.డాలర్లుగా నమోదైంది. పసిడి ధర పెరిగినా..: పసిడి దిగుమతులు గత నెలలో 9.6 బి.డాలర్లకు పెరిగాయి. 2024 సెప్టెంబరులో ఇవి 5.14 బి.డాలర్లుగా ఉన్నాయి. 2024-25 ఏప్రిల్-సెప్టెంబరులో 29.04 బి.డాలర్ల పసిడి దిగుమతి కాగా, 2025-26 ఇదే కాలంలో ఈ విలువ మాత్రం 26.51 బి.డాలర్లకు తగ్గింది. పెట్రోలియం వస్తువుల దిగుమతులు 35.65 బి.డాలర్ల నుంచి 30.63 బి.డాలర్లకు తగ్గాయి.

అగ్నిధార

# 18న తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు దక్కాల్సిన 42% రిజర్వేషన్ సౌకర్యాన్ని కలగకుండా అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ ఈనెల 18న జేఏసీ రాష్ట్ర బంద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బహుజనులు అందరూ భాగస్వాములు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే ఇవ్వడం జరిగిందన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తే బీసీలు స్వాగతించిన విషయాన్ని విస్మరించడం బాధాకరమన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తే కుట్రలు కుతంత్రాలు పన్నుతూ అడ్డుకునే చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా ఎంతో రిజర్వేషన్ల వాటా కూడా అంతే స్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యత దక్కడం లేదని దీంతో రాజకీయంగా బీసీలు వెనుకబడి ఉన్నారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టం చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా కూడా బీసీల పోరాటం కొనసాగుతుందన్నారు.బీసీల రిజర్వేషన్ ల సాధన కోసం జేఏసీ ఇచ్చిన కార్యక్రమాలను,




చేపడుతూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. పదవుల్లో ఉన్న బీసీ నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసే పరిస్థితులు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించని యెడల తెలంగాణ సాధన ఉద్యమం మాదిరిగా బీసీల ఉద్యమం కొనాసాగించే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో .. బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు తోట రాజ్ కుమార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మోకుదెబ్బ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వెంగలి రాజయ్య, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు మానక ఓదెలు, సందీప్, శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ విధానం ప్రజలపై యాంత్రిక యాతన

**గంగవరం రామకృష్ణారెడ్డి**

**అగ్నిధారన్యూస్ వనపర్తి** ప్రజాస్వామ్య సంస్కృతిలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు సేవ చేయాల్సి అవసరం వచ్చినప్పుడు, తాము రూపొందిస్తున్న విధానాలు ప్రజలనే బాధపెట్టడం అనవసరం. ఆధార్ సర్వీసు ు దేశీయంగా ఒక నిర్దిష్ట సేవగా ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుతం అది అనేక గ్రామీణ ప్రజల జీవితాల్లో ఒక నిరంతర వేదనగా మారింది. ఇది సాంకేతిక లోపమే గాకుండా, పాలన వైఫల్యం కూడా. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి వివరాల్లో ఒక అక్షరం తప్పు కారణంగా నెలల తరబడి అసౌకర్యాలు ఎదురవుతున్నయని ఆరోపణలు వస్తున్నాయి. ఇంతచిన్న పొరపాటు ఎందుకు అంత పెద్ద బాధగా చూస్తోంది అంటే, ఒకవేళ సాఫ్ట్వేర్ లేదా ప్రక్రియలో లోపం ఉంటే అదే ప్రభావాన్ని పంచే విధంగా నిపుణుల సంక్లిష్టత రహితంగా అమలవుతోంది. ఆధార్ కేంద్రాల్లో సరైన సూచనలు, మాతృ భాషా, బోర్డులు లేకపోవడం, ఒకే సేవా కోసం పలు కేంద్రాల మధ్య పర్యటన చేయాల్సి రావడం ఇవన్నీ ప్రజలను చెప్పే ప్రధాన కారణాలు. కేంద్రాల్ని విమర్శించడం కాదుబీ దాని పాలనను పునఃవిచారం చేయాలని కోరుకుంటున్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు, మహిళలు, మొగ్గచూపు వారు అధిక బాధలు అనుభవిస్తున్నారు. చిన్న పొరపాట్ల వలన విద్యార్థులు పరీక్షల కోసం అప్లికేషన్లు సమర్పించలేకపోవడం వంటి సంఘటనలు అత్యంత హాని చేకూరుస్తున్నాయి రాష్ట్ర స్థాయిలో దీన్ని ఆమోదించదగిన విషయం కాదు.ప్రభుత్వం మూడు ముఖ్య చర్యలు తక్షణమే చేపట్టాలి: మొదటగా, ఆధార్ మార్పుల కోసం ఒకే గేట్వే సరిచేసి, స్థానిక భాషలో స్పష్టమైన మార్గదర్శకాలు అందించడం. రెండవది, ప్రతి వార్డు లేదా గ్రామంలో నెలనెలా మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేయడం. ఇలాంటి క్యాంపులలో ప్రత్యేకంగా




సాఫ్ట్వేర్ తప్పుల వల్ల బాధపడుతున్న వారికి ప్రత్యక్ష సాయం చేయాలి. మూడవది, ఆధార్ సెంటర్ల మౌలిక సదుపాయాలపై రాష్ట్రం గట్టి మార్గదర్శకాలు అమలు చేయాలి కనీసం త్రాగు నీరు కుర్చీలు, వృద్ధుల కోసం కూర్చోవడానికి కుర్చీలు ఉండాలి ప్రభుత్వ యంత్రాంగం గొప్ప శక్తి కలిగి ఉంటుందిబీ అదే శక్తి ప్రజల బంధువులుగా మారితే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఆధార్ వంటి జాతీయ ప్రాజెక్టులు రాజకీయ ఆవేదనలనూ, సాంకేతిక సమస్యలనూ మించిపోయి ప్రజల అనుభవాన్ని సులభతరం చేయాలి. కాని ప్రస్తుతం జరుగుతున్న దారుణం ప్రజలకు సరైన అవగాహనలేకుండా, వారిని పలు కేంద్రాల్లో కి తిప్పే విధానం ఆ అసంపూర్ణతకు నిదర్శనం. ప్రత్యేక ప్రాధాన్యంగా తీసుకోవలసిన విషయం:18 సంవత్సరాల క్రింద వయస్సు ఉన్న విద్యార్థుల హక్కులను రక్షించడం. విద్యార్థులు తమ విద్య కోసం సమయాన్ని,కోల్పోడం అన్యాయం. అధికారులతో సంబంధం లేకుండా, విద్యార్థత కోసం అవసరమైన ఆధార్ సమాచారాలు సులభంగా సరిచేయదగిన ప్రత్యేక వీధులను ప్రభుత్వం రూపొందించాలి. ఇందు ద్వారా



రైతు, కార్మిక, నిరుద్యోగ, సమస్యలు ఎదుర్కొనే ప్రతి వ్యక్తికి తక్షణ ఉపశమనమును సాధించవచ్చు.నిత్యం మార్చబడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల సంక్షమతకు ఉపయోగించాలి. సర్కారును మేం పిలవాలనుకుంటున్నాం ఈ వ్యవస్థలో ఉన్న లోపాలను ఒప్పుకోండి, అవి ప్రజలపై భారం కావద్దని నిర్దేశించండి. జిల్లా అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచనప్రాయంగా ఆధార్ సెంటర్లను పరిశీలించి, ప్రజల అనుభవాలను రికార్డ్ చేసి, నివారణ చర్యలను వెంటనే అమలు చేయండి అని డిమాండ్ చేస్తున్నాం.

## ఉరి వేసుకొని ఒకరి మృతి.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గుర్రాల రాజేశం (60) అనే వ్యక్తి ఉరి వేసుకొని గురువారం మృతి చెందాడు. ఒంటరిగా ఉంటూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి ఎస్సై కొట్టే ప్రసాద్ మరియు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ సిబ్బంది రమీజ్ వచ్చి పరిశీలించారు. మృతుని సోదరుడు గుర్రాల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు ఎస్సై కొట్టే ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రస్ట్ సేవలను విస్తరిస్తాం

**-ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ నలుగురు వాలంటీర్లకు యాదవ్ ట్రస్ట్ గౌరవ వేతనం.**




**అగ్నిధార పెద్దపల్లి,అక్టోబర్ 16** యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. వారి అంకితభావాన్ని గుర్తించి,ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ. 4,500 చొప్పున మొత్తం రూ. 18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత. వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా,ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్,మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్,మల్లెత్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల బలోపేతానికి పటిష్ట చర్యలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** బీసీ సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు. బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు. సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల ఎల్ల స్వామి, ఎలిగేడు మండల అధ్యక్షులుగా బింగి రాజు, మండల యూత్ అధ్యక్షునిగా మొలుగూరి పరశురామ్ గౌడ్, జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిషెట్టి శ్రీనివాస్, కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి, నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డి లని నియమించారు. బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, బీసీల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైనవారు తెలిపారు.

## రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎం.ఎల్ ) సంపూర్ణ మద్దతు

**-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి.**



**అగ్నిధార హనుమకొండ అక్టోబర్ 16** తెలంగాణలో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి కుల సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ కు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రవి పత్రిక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ,మంత్రివర్గం లో చేసిన తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ ఎందుకు ఉందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం 42% బీసీలకు రిజర్వేషన్లు ఆమోదిస్తూ చేయాల్సిన చట్టబద్ధ కార్యక్రమాలని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న కేంద్ర మంత్రులు సైతం తమ పార్లమెంటు నియోజకవర్గం వరకే పరిమితం అవుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. బాధ్యతను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ముద్దాయిగా నిలబెట్టే ప్రయత్నాలు ప్రజలు అర్థం చేసుకొని ఈనెల 18 న రాష్ట్ర బంద్ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిలపక్ష పార్టీలను 42 శాతం రిజర్వేషన్ కోరుతున్న కుల సంఘాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి ని నిర్వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నాది కాదంటూ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం సరికాదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ఓట్ల రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకోవాలని అంతిమంగా పీడిత ప్రజలు ఐక్యమై తమపై సాగుతున్న దోపిడికి వ్యతిరేకంగా వర్గ పోరాటాలను నిర్వహించటమే అంతిమ పరిష్కారమని అన్నారు. ఈనెల 18న ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాపితంగా సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కార్యకర్తలు ప్రజా సంఘాలు అనుబంధ సంఘాల నాయకులు చురుకుగా పాల్గొని బంద్ విజయవంతం చేయాలని కోరారు.

## ఎన్నికల వాయిదాకు బిజెపి బీఆర్ఎస్ కారణం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** దశాబ్దాల కాలం నుంచి సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకురావాలన్న ఆలోచనతో 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ బి సి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి రాజ్యాధికార దిశలో తీసుకురావాలన్న ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కులగణ ఆధారంగా ప్రత్యేక జీవో ద్వారా శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కి ఆమోదం కోసం పంపిస్తే బి జేపీ నాయకులు కనీసం గవర్నర్ ను కలిసి ఆమోదం కోసం ఒత్తిడి తేలేదు దీంతో పాటు ఢిల్లీలో పెద్ద మొత్తాన ఆందోళన చేసిన బిజేపీ బి ఆర్ఎస్ నాయకులు ధర్నాకు రాలేదు ప్రయత్నం చేయలేదు కనీసం న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ కూడా వేయలేదు దీంతో రెండు పార్టీలకు బి సి ల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది బి సి సంఘాలు కూడా ఎందుకు ఈ రెండు పార్టీలను నిలదీయలేదు తిరిగి కాంగ్రెస్ పార్టీనే విమర్శించడం ఎంతవరకు సమంజసం ఒకపక్క స్థానిక సంస్థల ఎన్నికలు కాకపోవడంతో గ్రామాలలో సమస్యలు పెరిగి ప్రభుత్వానికి ఎంతో ఇబ్బందులు గురిచేస్తున్న ఆ ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ ఆశావాహులు ప్రజలతో మమేకమై తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం బి సి లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా ఇవ్వాలని దాని తర్వాతనే ఎన్నికలు జరపాలని ఎన్నో ప్రయత్నం చేస్తున్న కొందరు కాంగ్రెస్ నిజాయితీ ఎండగట్టము సరైనది కాదు న్యాయస్థానంలో చట్టపరమైన ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని పార్టీ పరంగానైనా బిసి లకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంతో స్థానిక సంస్థలలో ఎన్నికల బి సి లకు 42 శాతం ఇచ్చి తీరుతాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.

# అభివృద్ధి పనులను పూర్తి చేయడం పై అధికారులు దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- జాతీయ రహదారి పెండింగ్ భూసేకరణ సమస్యలను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలి**

**- మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**అగ్నిధార న్యూస్ మంథని :** అభివృద్ధి పనులను పూర్తి చేయడం పై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పాత పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ,ఉత్పత్తి కేంద్రం కుట్టు సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, సంగీత కళాశాల, డే కేర్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...**

మంథని పట్టణంలో చేపట్టిన అంతర్గత సి.సి రోడ్లు, డ్రైయిన్లు , స్ట్రీట్ లైట్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.పాల కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా ప్రసక్తి మహిళా సంఘాల్లోని ఆసక్తి గల మహిళలకు కుట్టు మిషన్ లో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఏకరూప దుస్తులు ఆర్డర్ ను ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. టైలరింగ్ లో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే చాలా సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మంథని పట్టణ ప్రవేశ మార్గాల వద్ద ఆర్చ్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. వయోవృద్ధులకు అనుకూలంగా ఉండే విధంగా డే కేర్ సెంటర్ ఏర్పాటు పనులను వారం రోజులలో పూర్తి చేయాలని, అక్కడ ఆధునిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్.హెచ్. 163జి మంచిర్యాల వరంగల్ నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సంబంధించి మన జిల్లాలో భూ బదలాయింపు చివరి దశకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు అక్కడక్కడ మిస్సింగ్ పరిహారం కోసం భూ సేకరణ బాధితులు పనులు అడ్డగిస్తున్నారని తెలుసుకున్నా కలెక్టర్ పెండింగ్ మిస్సింగ్ స్ట్రక్చర్ పరిహారం సమస్యను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.అక్టోబర్ 30 లోపు మంథని, ముత్తారం, రామగిరి, మండలాల పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన గ్రావెల్ పని పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.డి. ఓ .సురేష్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్,పి.డి. ఎన్.హెచ్ కీర్తి భరద్వాజ, మెగా ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో వైద్య సేవలు





**పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో 24 గంటల వైద్యం..**

**ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు**

**50 పడకల నుండి 100 పడకలకు పెంపు...**

**ఆసుపత్రి అభివృద్ధికి మీడియా సహకరించాలి.**

**పేదలకు మెరుగైన వైద్యసేవలు...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

**అగ్నిధార పెద్దపల్లి అక్టోబర్ 16**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో వైద్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో వాడే బెడ్ షీట్ ల ప్రతిరోజు వినియోగంలోకి రానుందని అన్నారు.రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చన్నారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. సెప్టెంబర్ మాసంలో 250 మంది గర్భిణి స్త్రీలకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని, అలాగే గతంలో కంటే ఇప్పుడు ఆసుపత్రిలో 26,730 ఓ.పి సేవలు అందించారని, 123 మంది గర్భిణి స్త్రీలకు టిఫా అనే స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేశారని, గత మాసంలో 316 మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందించి వారందరికి ప్రైవేటుకు ధీటుగా వైద్యసేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద మొత్తంలో ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రి మాత శిశు ఆసుపత్రి, పెద్దపల్లిలో అందించే సేవలను ఉపయోగించుకోవడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలోని సాధారణ ప్రజలకు సమిష్టిగా నెలకు సుమారు ?7,04,10,000/- కోట్ల రూపాయలు వైద్యం అందిస్తూ, ప్రజల డబ్బులను ఆదా చేయడం జరుగుతుందని తెలిపారు. నవజాత శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తాము, అలాగే 20 కోట్ల ఎక్విప్మెంట్ ఆర్డర్ పెడుతున్నాం. ఇందులో వెంటిలేటర్లు, ఎమ్మారై, సిటీ స్కాన్, వెంటిలేటర్ లాంటివి అందుబాటులో తెస్తాము అన్నారు. మరికొంత మంది రెగ్యులర్ డాక్టర్లను తెప్పిస్తున్నాం, మోకాళ్ళ మార్పిడి సర్జరీ చేయిస్తాము. ఏ ఒక్క పేషెంట్ కూడా అసంతృప్తితో ఇంటికి పోకూడదు. ఎలాంటి సమస్య ఉన్న సూపరింటెండెంట్ శ్రీధర్ అందుబాటులో ఉంటారు అన్నారు. అనంతరం కొత్తగా నిర్మితం అవుతున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్, శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప కాంగ్రెస్ పార్టీ నాయకులు, సయ్యద్ మస్రత్, కలవేన మహేందర్, భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జగదీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందికి అభినందనలు





**వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్.**

**రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆసుపత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి.**

**నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి.**

**పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్.**

**అగ్నిధార పెద్దపల్లి, అక్టోబర్-16** రోగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సిబ్బందిని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిని ఆసాంతం పరిశీలించి రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా పెరిగినందున మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్య సిబ్బందిని కమిషనర్ ప్రశంసించారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నిలుస్తుందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులను కొనసాగించాలని కమిషనర్ సూచించారు. ఆస్పత్రి వైద్యులంతా సకాలంలో విధులకు హాజరవుతూ ఔట్ పేషెంట్ సేవలలో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.నూతన ఆస్పత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ సందర్శించిన నాలెడ్జ్ హబ్ మేనేజర్ రవిమణి

**వనపర్తి :** ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో వనపర్తి జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ప్రోగ్రాంలో భాగంగా నాలెడ్జ్ ఆఫ్ మేనేజర్ రవిమణి రెండు రోజులు అంగన్వాడి సెంటర్స్, సైన్స్ కిట్స్ ,కంప్యూటర్ హబ్ ఐసిటి, చైల్డ్ క్లబ్, కెరియర్ గైడెన్స్, హెల్ప్ డిస్కవరీ వాటిని గురించి వనపర్తి, పెబ్బేర్ ,సూగుర్, ఆమడబాకుల సెంటర్స్ ని సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా మాడల్ అంగన్వాడీలో ప్రీస్కూల్ యాక్టివిటీ, ప్రికాస్ట్, లోకాస్ట్ మెటీరియల్ ఉపయోగిస్తూ పిల్లలకు యాక్టివిటీస్ నేర్పించడం, ఆటపాటలతో విద్య పనితీరును పరిశీలించడం జరిగింది. సైన్స్ కిట్టు లో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు టీచర్స్ కి ఇచ్చిన ట్రైనింగ్ పిల్లలకు ఎంతవరకు అర్థవంతంగా చెబుతున్నారో సైన్స్ కిట్టుల యొక్క ఉపయోగాలు ఏ విధంగా ఉన్నాయో చూడడం జరిగింది. భాగంగా కంప్యూటర్ బేసిక్స్, కంప్యూటర్ ని ఉపయోగించి పుస్తకంలో ఉన్న సారాంశాన్ని కంప్యూటర్లో డ్రాయింగ్ రూపంలో సులభంగా అర్థమయ్యే విధంగా ఉపయోగించిన విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ ఐ ఎల్ పి ప్రోగ్రాం వలన వనపర్తి జిల్లాలో చాలావరకు పాఠశాలలు అంగన్వాడీలు ఉండే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మీనా థామస్, ఐ ఎల్ పి స్టాఫ్ శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి,కల్పన, రమాదేవి, రామకృష్ణ, మొగులయ్య, కరిష్మా, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం

**కింగ్‌పిన్ అరెస్ట్**

**సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు?**




**కరీంనగర్ :** ఆన్‌లైన్‌లో మెటా ఫండ్ అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి ను కరీంనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్ లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.మోసం వివరాలు:లోకేశ్వర్‌రావు నకిలీ మెటా ఫండ్ ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు. రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు. బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.దర్యాప్తు, అరెస్ట్‌లు:కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్-ఎఎ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాలు: లోకేశ్వర్‌రావును బుధవారం ఎల్.యం.డి. అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

## కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**జగిత్యాల :** కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో వానకాలం మరియు యాసంగి 2024-2025 సీఎంఆర్ చెల్లింపు, పై ప్రస్తుతం వానాకాలం 2025-26 వరిధాన్యం కొనుగోలు విషయంలో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లుతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సీజన్ నందు 666500 ఎంటీఎస్ ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్దం చేయడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం సీజన్ లో వరి ధరలు గ్రేడ్ ఏ- 2389/-,కామన్ ధరలు ? 2369/- కలవు. ఈ సీజన్ కు గాను ఐకేపీ ? 137,పీఏసీఎస్ - 285,ఎంఈపీఎంఏ -1 మొత్తం ? 423 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలంలో (92) బాయిల్డ్ మిల్లులు పాల్గొంటున్నందున ప్రతి ఒక్క రైస్ మిల్లు వారు తప్పనిసరిగా 100 % బ్యాంకు గ్యారెంటి డీఎంసీఎస్సీ కార్యాలయంలో సమర్పించాల న్నారు. రైస్ మిల్లులో 50-60 హమలీ లను సమకుర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారీ లను త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జితేంద్ర ప్రసాద్, జిల్లా రా, బాయిల్డ్ రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు ,ఇతర రైస్ మిల్లర్లు నాయకులు పౌర సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.